GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 4 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# చెరువులోకి చేప చేరేనా?

- వర్షాకాలం ప్రారంభమైనా మొదలు కాని టెండరు ప్రక్రియ
- ఉపాధిపై ప్రభావం పడుతుందని మత్స్యకారుల ఆందోళన

మత్స్యకారుల ఉపాధి అవకాశాలు మెరుగుపడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత చేపపిల్లల పంపిణీకి శ్రీకారం చుట్టింది. దీంతో కొన్నేళ్లుగా ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తూ వచ్చింది. కానీ ఈ ఏడాది ఉచిత చేప పిల్లల పంపిణీపై ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో మత్స్యకారులు ఆందోళనకు గురవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలో మత్స్య కార్మిక సంఘాలు 72 ఉన్నాయి. ఇందులో 2,900 మంది సభ్యులు ఉన్నారు. జిల్లాలో చేపపిల్లలను పంపిణీ చేసేందుకు అనుకూలంగా 280 చెరువులు, ప్రాజెక్టులు ఉన్నాయి. ఏప్రిల్, మే నెలలోనే టెండర్లు పూర్తి చేసి వర్షాలు కురియగానే ఆగస్టు మొదటి వారంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాల్సి ఉంది. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో జిల్లా అధికారులు ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది.

8లో

# బర్త్‌డే పార్టీలో డ్రగ్స్..

## ఫామ్‌హౌస్‌పై ఆబ్కారీ పోలీసుల దాడి..

## ఆరుగురు ఐటీ ఉద్యోగులు అరెస్ట్

## రూ.52లక్షల విలువైన డ్రగ్స్, మద్యం, కార్లు సీజ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బర్త్‌డే పార్టీ ముసుగులో డ్రగ్స్ తీసుకున్న ఆరుగురు ఐటీ ఉద్యోగులను ఆబ్కారీ స్టేట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.2లక్షల విలువ చేసే 0.50గ్రాముల ఎల్ఎస్‌డీ బ్లాస్ట్స్, 20.21గ్రాముల హషీష్ ఆయిల్, అనుమతి లేని ఐదు మద్యం బాటిళ్లతో పాటు రూ.50లక్షల విలువ చేసే మూడు కార్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.ఎస్‌టీఎఫ్ సీఐ భిక్షపతి కథనం ప్రకారం%ా%నగరానికి చెందిన అభిజిత్ బెనర్జీ, డింపుల్, ప్రతాప్, గోయల్, జస్వంత్, దినేశ్‌లు డెల్ కంపెనీలో ఐటీ ఉద్యోగులు.అయితే అభిజిత్ బెనర్జీ తన పుట్టిన రోజు వేడుకలు

2లో

# పాత నాణేలకు లక్షలు ఇస్తాం..!

- నగరంలో నయా దందా.. సీనియర్ సిటిజన్సే టార్గెట్..
- ఆశచూపి డబ్బులు దోచేస్తున్న సైబర్ నేరగాళ్లు
- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

8లో



# అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందిస్తాం



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**రామడుగు, ఆగష్టు 03(క్రైమ్ మిర్రర్):** రేషన్ కార్డు కలిగి ఉండాలన్న ప్రతి పేదోడి కళను సాకారం చేస్తూ రామడుగు మండలం షానగర్ లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అధ్యక్షతన జరిగిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి సంక్షేమం, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ లబ్ధిదారులకు ఆహార భద్రత ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డుల ఊసే లేకుండా పేదోళ్ల పొట్ట కొట్టారని, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా నియంత పరిపాలన కొనసాగించారన్నారు. కానీ మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడమే కాకుండా పేదోడి కడుపు నింపాలన్న సంకల్పంతో సన్న బియ్యం పంపిణీ చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియని ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చొప్పదండి నియోజకవర్గంలో ఇరిగేషన్ కు సంబంధించిన పెండింగ్ లో ఉన్న అన్ని పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని, చొప్పదండిలో ప్రతీ ఎకరానికి సాగునీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకుని తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా నీతి నిజాయితీతో కూడిన ప్రజా పరిపాలన అందిస్తున్న ఆయన్ని మళ్ళీ అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ ఆలం గౌస్ పాషా సివిల్ సప్లైఅధికారులు, రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మరమ్మత్తులు చేసి ఆర్ వో ప్లాంట్ తిరిగి ప్రారంభించిన భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 03(క్రైమ్ మిర్రర్)::** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల చిమిర్యాల గ్రామంలో గ్రామస్తులకు త్రాగు నీటిని అందించాలని గొప్ప ఉద్దేశంతో భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్ 2015వ సంవత్సరంలో ఆర్వో ప్లాంట్ ను స్థాపించారు. సుమారు 15 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ ప్లాంట్ ను ప్రజా ప్రయోజన కోసం గ్రామానికి అప్పగించారు. పరిస్థితుల కారణంగా కాలక్రమేన ప్లాంట్ సరిగా నిర్వహించబడలేదు చివరికి పనిచేయలేదు. గ్రామస్తులు లేవనెత్తిన ఆందోళనలు అభ్యర్థనలను ప్రతి స్పందిస్తూ భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్ తిరిగి సమాజానికి మద్దతు ఇవ్వడానికి ముందుకు వచ్చింది. ట్రస్ట్ అవసరమైన నిధులను మంజూరు చేసింది. అవసరమైన మరమ్మత్తులు చేసి, ఆర్ ఓ ప్లాంట్ పూర్తి పని స్థితికి పునరుద్ధరించబడిందని నిర్ధారించింది. ఈ సందర్భంగా ఆదివారం దక్షిణ మధ్య క్షేత్ర బివిపి సంయుక్త కార్యదర్శి పసుపులేటి నరేందర్ కృష్ణ చేతుల మీదుగా తిరిగి ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో లవ కుమార్ గౌడ్, కొమరం భీం బ్రాంచ్ అధ్యక్షులు చికూరి వెంకటేశం గౌడ్, బ్రాంచ్ సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు, దోనూరి వీరారెడ్డి, గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు.






## బర్త్‌డే పార్టీలో డ్రగ్స్..

నిర్వహించేందుకు చేవెళ్లలోని సెరీన్ ఆచార్జ్ అనే ఫామ్‌హౌస్‌ను బుక్ చేసుకున్నాడు. ఈ క్రమంలో తన ఐదుగురు స్నేహితులతో కలిసి ఆదివారం ఫామ్‌హౌస్ లో బెనర్జీ తన జన్మదిన వేడుకలను జరుపుకున్నా డు. అయితే ఈ వేడుకల్లో అనుమతి లేకుండా మద్యం వినియోగించడంతో పాటు పెద్ద ఎత్తున డ్రగ్స్‌ను కూడా వినియోగించారు. ఈ మేరకు విశ్వసనీయ సమాచారం అందుకున్న ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ సీఐ భిక్షపతి, ఎస్ఐ బాల్‌రాజు బృందంతో కలిసి సదరు ఫామ్‌హౌజ్‌పై దాడులు జరిపారు. ఈ దాడుల్లో డ్రగ్స్ వినియోగించిన ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ. 2లక్షల విలువైన 0.50గ్రాముల ఎల్ఎస్‌డీ బ్లాస్ట్స్, 20.21గ్రాముల హషీస్ ఆయిల్‌తో పాటు రూ. 50లక్షల విలు వ చేసే మూడు కార్లు, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. అంతే కాకుండా డ్రగ్స్ వినియోగానికి అనుమతి ఇచ్చిన ఫామ్‌హౌస్ నిర్వాహకుడిపై కూ డా కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా డ్రగ్స్ పార్టీ ఇచ్చిన ప్రధాన నిందితుడైన అభిజిత్ హిమాచల్ ప్రదేశ్ నుంచి డ్రగ్స్‌ను తీసుకువచ్చినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.



## శాంతి భద్రతల పర్యవేక్షణలో సీసీ కెమెరాలది కీలక పాత్ర : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటవ డివిజన్ సాయి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన 22 సీసీ కెమెరాలను ప్రారంభించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని, అందుకు ప్రతి కాలనీ, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి ఆనంద్ రెడ్డి, సూర్ణ గంటి అర్జున్, లిక్కి కృష్ణారెడ్డి, ఏనుగు రామిరెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పుట్టగళ్ల సంతోష్, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, వెంకటేష్, యశ్వంత్, శంకర్, సురేష్, నరసింహ, భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు అశోక చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా, మన ఆధ్యాత్మిక సాంప్రదాయ విలువలకు ప్రతిబింబంగా నిలుస్తున్నాయని, ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ రెడ్డిగల్ల రత్నం, తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు జిల్లాల లక్ష్మయ్య, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రెడ్డిగల్ల సుమన్, మాజీ సర్పంచ్ బాట సురేష్, లింగం సురేష్, ఎరుకల నాగేష్ గౌడ్, బుచ్చిరెడ్డి, నరసింహ, గ్రామస్తులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా ఉపాధ్యాయుల పదోన్నతులు

- మంగళవారం ఖాళీల వారీగా తుది జాబితా విడుదల
- డీఈఓ రమేష్ కుమార్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లాలో ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ప్రారంభం అయిందని, ఉపాధ్యాయుల పదోన్నతులను సీనియారిటీ ఆధారంగా పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. జిల్లాలోని అర్హులైన ఉపాధ్యాయుల నుంచి 39 మంది జీహెచ్ఎంలుగా, 109 మంది స్కూల్ అసిస్టెంట్లు, 22 మంది పీఎస్ హెచ్ఎంలు పదోన్నతి పొందనున్నారని ఆయన తెలిపారు. ఆదివారం డిఇఓ కార్యాలయంలో ఇటీవలే విడుదల చేసిన ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాపై ఉపాధ్యాయుల నుండి అభ్యంతరాలను స్వీకరించినట్లు డిఇఓ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో అర్హులైన ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా ఆధారంగానే ఉపాధ్యాయుల పదోన్నతి ప్రక్రియలు చేపట్టనున్నట్లు తెలిపారు. ముందుగా నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 36 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న జిహెచ్ఎంలు, మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న జిహెచ్ఎంల పదోన్నతులకై జిల్లాలోని స్కూల్ అసిస్టెంట్ ల సీనియారిటీ జాబితాను ప్రాంతీయ విద్యా సంచాలకులు హైదరాబాద్ గారికి పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. జిహెచ్ఎంల పదోన్నతుల వివరాలు ఆర్జెడి కార్యాలయం నుండి వెల్లడి కానున్నాయని డీఈవో రమేష్ కుమార్ తెలిపారు. జిల్లాలో ఖాళీల ఆధారంగా అర్హులైన సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్ జి టి)ల సీనియారిటీ జాబితా ప్రకారం 138 మంది ఉపాధ్యాయులకు సబ్జెక్టుల వారీగా పదోన్నతులను కల్పించనున్నట్లు తెలిపారు.

**లోకల్ బాడీ పాఠశాలల్లో ఖాళీల వారిగా పదోన్నతుల వివరాలు**

ప్రాథమిక పాఠశాల హెచ్ఎం గా (ఎల్ ఎఫ్ ఎల్) 22 మంది గణితంలో 11మంది,భౌతిక శాస్త్రం లో 2 ,జీవశాస్త్రంలో



16,సాంఘిక శాస్త్రంలో 25,హిందీలో 10,తెలుగులో 8,ఇంగ్లీషులో 8,ఫిజికల్ డైరెక్టర్ గా ఒక్కరికి, లోకల్ బాడీ ఉర్దూ మీడియం లో గణితంలో ఒక్కరికి, బయో సైన్స్ లో ఒక్కరికి, సోషల్ లో ఇద్దరికీ, స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ లాంగ్వేజ్ లో ముగ్గరికి, ఉర్దూ, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ లో 15 మంది లోకల్ బాడీ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించనున్నట్లు డిఇఓ తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో గణితంలో ఒక్కరికి, ఫిజికల్ సైన్స్ లో ఇద్దరికీ,బయో సైన్స్ ఒక్కరికి ఇంగ్లీషులో ఇద్దరికీ, సోషల్ లో ఒక్కరికి ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను సజావుగా సమర్థవంతంగా సీనియర్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో కమిటీని ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలను విద్యాశాఖ ఆన్లైన్ లో నమోదు చేశామని, మంగళవారం సబ్జెక్టుల వారిగా పాఠశాలల ఖాళీల వివరాలతో పాటు ఉపాధ్యాయుల ప్రమోషన్ల తుది జాబితాను విడుదల చెయ్యనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కురుమయ్య, ఏసీ రాజశేఖర్ రావ్, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, ఎంఈఓ భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు శెట్టి, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

# మోదీజీని ఓడించడం కాంగ్రెస్ జేజమ్మ వల్ల కూడా కాదు..

- కాంగ్రెస్ పగటి కలలు మానుకోవాలి..
- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2001 సంవత్సరం నుండి కుర్చీ వదలడం లేదని రాహుల్ గాంధీ నేతృత్వంలో మోడీని ఓడించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగటికలలు కంటున్నారని రాహుల్ గాంధీ కాదు వాళ్ళ జేజమ్మ వచ్చిన మోడీని ఓడించడం కాంగ్రెస్ పార్టీ వల్ల కాదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ పేర్కొన్నారు. 75 సంవత్సరాలు నిండిన మోడీజీ పదవి నుండి వైదొలగడమనేది బిజెపి పార్లమెంటరీ పార్టీ నిర్ణయం తీసుకుంటుందని దానికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబం కాదని ఆది నుండి కుంభకోణాల కుటుంబమని ఎద్దేవా చేశారు. రాహుల్ ప్రధానమంత్రిగా సోనియా రాష్ట్రపతిగా అయ్యే అవకాశం వచ్చిన కాకుండా ఎవరు అడ్డుకున్నారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పాక్ సైనికులు 93 వేల మంది బందీలుగా ఉంటే వారిని ఎందుకు వదిలి పెట్టారని పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడు బ్రిటీషర్స్ తో పోరాటం చేయలేదని బ్రిటీషర్స్ నాటిన బీజమే కాంగ్రెస్ అనే విషయం ముఖ్యమంత్రి తెలుసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మొట్టమొదటి అధ్యక్షుడు బ్రిటన్ కు చెందిన డబ్ల్యూ. ఏ.హ్యూమ్ అన్న విషయం ముఖ్యమంత్రికి తెలియకపోవడం తెలంగాణ ప్రజల దురదృష్టం అని అన్నారు. తెలంగాణలో చేపట్టిన కులగణన పారదర్శకంగా లేదని దానికి ఉదాహరణ తెలంగాణలో ఒక్క క్రైస్తవ కుటుంబం కూడా లేదని చేసిన కులగణనే ఇందుకు నిదర్శనం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే రాజ్యాంగాన్ని ప్రమాదంలోకి నెట్టివేసి నెహ్రూ హాయంలో 17 సార్లు ఇందిరా హాయంలో 28 సార్లు రాజీవ్ హయంలో 10 సార్లు మన్మోహన్ సింగ్ హాయంలో 7 సార్లు రాజ్యాంగ సవరణ చేసి అంబేద్కర్ గారిని అవమానించి ఇప్పుడు రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని రాజ్యాంగాన్ని రక్షించండి అంటూ కాంగ్రెస్ పార్టీ ఊరూరా తిరగడం సిగ్గుచేటని అన్నారు. ఇందిరా గాంధీ హయంలో 1975లో ఎమర్జెన్సీ విధించి ఎలాంటి క్యాబినెట్ ఆమోదం లేకుండానే సామ్యవాదం, లౌకికవాదం అనే పదాలు బలవంతంగా రాజ్యాంగ పీఠికలో చొప్పించి ఇప్పుడు రాజ్యాంగం ప్రమాదంలో పడిందని అసత్య ప్రచారం చేయడం దొంగే దొంగ దొంగ అన్నట్లుందని ఎద్దేవా చేశారు. నిన్న జరిగిన న్యాయవాదుల సదస్సులో తాను రాజును కావాలని కోరుకోవడం లేదని ఆ భావనకే తాను వ్యతిరేకం అని రాహుల్ ప్రకటిస్తే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ప్రధానమంత్రిని చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నలువాల తిరుపతి జిల్లా కోశాధికారి సుంకేటి దశరథరెడ్డి జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు..



## పేదింటి వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలో జరిగే పేదింటి వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ కొండంత భరోసానిస్తుంది. ట్రస్ట్ అధినేత మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ పేదింటి ఆడపిల్ల వివాహానికి మేనమామ కట్నం కింద రూ.21వేలు ఆర్థిక సాయంతో పాటు పట్టుచీరను కానుకగా అందిస్తున్నారు. తాజాగా ఆదివారం కడ్తాల్ మండలలోని గానుగమర్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాకు చెందిన నెనావత్ దేవి కిషన్ దంపతుల కుమార్తె మీనా వివాహానికి రూ.21 ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను ట్రస్ట్ చైర్మెన్ దశరథ్ నాయక్ చేతుల మీదుగా అందించారు. దానికి తోడు మీనా వివాహానికి గ్రామపంచాయతీ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రూ.5వేలు, డైరెక్టర్ సేవ్య రూ.5వేలు, మాజీ ఉపసర్పంచ్ శారద పాండు రూ.25వేలు, శ్రీను రూ.10వేలు, లక్ష్మణ్ రూ.10వేలు, శ్రీను రూ.5వేలు చొప్పున ఆర్థిక సహాయం అందించగా .. రేఖ్య తండ గ్రామపంచాయతీ పరిధిలోని టాక్ రాజ్ గూడ గ్రామపంచాయతీకి చెందిన వడ్త్యావత్ అనిత దేవుల దంపతుల కుమార్తె నిహారిక వివాహానికి ట్రస్టు ద్వారా రూ.21వేలు21000 వేలతో పాటు మేనమామ కన్నం కింద పట్టుచీరను కానుకగా అందించారు. కోట్య రూ.10వేలు నగదు నిహారిక కు ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు హరిచంద్ నాయక్, సులోచన సాయిలు, మాజీ ఎంపీటీసీలు ప్రియా రమేష్, మంజుల చంద్రమౌళి, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, జగన్, నాయకులు రాములు నాయక్, ధర్మ, కృష్ణయ్య, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ, చందు, పాండు, రాజు, శ్రీకాంత్, మహేష్, చందర్, రాజేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యానికి హాజరైన గోలి శ్రీనివాస్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన డేరంగుల శ్రీను కుమార్తె, కుమారుని నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించారు. తలకొండపల్లి మండల బీఆరెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, గట్టు ఇప్పలపల్లి గ్రామ బీఆరెస్ పార్టీ అధ్యక్షుడు ఏదుల రాజు, యాదయ్య, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.






## దేవరకొండ సి ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ కే ఫౌండేషన్ సభ్యులు...

**దేవరకొండ టౌన్ ఆగష్టు 03 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ సి ఐ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సి ఐ వెంకటరెడ్డి ని ఆర్ కే సేవా ఫౌండేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సాధారంగా ఆహ్వానించి సన్మానం చేసి జ్ఞాపికను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ మాట్లాడుతూ.... దేవరకొండలో చట్టాను సారంగా శాంతిభద్రతలు నెలకొల్పవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉప అధ్యక్షులు మాస్టర్ శ్రీను ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఉమేర్,గుండాల వెంకట్ యాదవ్, రామావత్ రాజా, టీ ప్రతాప్, కబడ్డీ మాస్టర్ చరణ్, మాస్టర్ జగన్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ సంబరాలు

- సృష్టిలో అన్నింటికన్నా ఆత్మీయ బంధం స్నేహం......
- ఎన్విటి దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు...

**దేవరకొండ టౌన్ ఆగష్టు 03 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు ఆదివారం రోజు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ సందర్భంగా అధ్యక్షుడు ఎన్ వి టి, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు కొండ్ర శ్రీశైలం యాదవ్, సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్ వి టి మాట్లాడుతూ... సృష్టిలో అన్నిటికన్నా ఆత్మీయ బంధం స్నేహమేనని, అన్ని రకాల బాధలు ఆనందాలు కొందరితోనే పంచుకోగలము. కానీ అన్ని రకాల బాధలు సంతోషాలు స్నేహితునితో పంచుకోగలమని, ఎప్పుడు ఒక నీడలా వెన్నంటి ఉండేది ఒక స్నేహితుడే అని, కుల మత భేదాలు లేనిది స్నేహమేనని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, రాపోలు నిరంజన్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి భాస్కర్, విజయవాడ జగదీశ్వరాచారి, ఖాజా, డాన్స్ మాస్టర్ ఏడుకొండలు, జమీర్ ,పి రమేష్, అజయ్ ,వేణు ,రాజు మహేష్, చిన్న, మెటిల్డా స్కూల్ విద్యార్థులు, డాన్స్ విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.




# బీసీలను చైతన్యం చేయడమే మన ఆలోచన సాధన సమితి లక్ష్యం







- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోద మల్లికార్జున్ గౌడ్

**సంస్థాన్ నారాయణపూంం ఆగష్టు 03(క్రైమ్ మిర్రర్):** బీసీలను చైతన్యం చేయడమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి స్థాపించబడిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోద మల్లికార్జున్ గౌడ్ అన్నారు, మునుగోడు నియోజకవర్గంలోని సంస్థాన్ నారాయణపురం మండలంలో మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకుడు కటకం నర్సింగ్ రావు ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన మన ఆలోచన సమితి జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 350 గ్రామాలు 37 నియోజకవర్గ లలో ఈ జెండాలు ఎగురవేయడం జరిగింది. అందులో భాగంగా నారాయణపురం మండలంలో 11 గ్రామాల్లో కూడా ఎగుర వేయడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా బీసీల ఐక్యత కోసం ఈ సంస్థ పోరాడుతుందని పేర్కొన్నారు. బీసీల జాతి సంపదను ఆర్థిక వనరులను చట్టసభల్లో వాటాను ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు కృషి చేస్తూ రాజకీయ రాజ్యాధికారం సాధించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, ఉప్పల వెంకటేష్ శికిల మెట్ల ప్రభాకర్ కొప్పు రామకృష్ణ, బైకని నరేందర్ యాదవ్,రాసమల్ల సంపత్, సంజయ్, బద్దం సాయికిరణ్, నాతి లక్ష్మణ్, కైసర్, నాతి రాజు, వావిళ్ళ శ్రీకాంత్, మెరుగు పురుషోత్తం వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# స్కేటింగ్ ఛాంపియన్షిప్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అంబిటస్ ది స్కూల్ విద్యార్థులు

- అంబిటస్ విద్యాసంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి




**చౌటుప్పల్, ఆగష్టు 03, (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం, వలిగొండ రోడ్డు లోని అంబిటస్ ది స్కూల్ కు చెందిన విద్యార్థులు గ్రేటర్ హైదరాబాద్ ఇంటర్ స్కూల్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ - 2025, ప్రొఫెసర్ జయశంకర్ స్పోర్ట్స్ హబ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో విశేష ప్రతిభను కనబరిచారు. అంబిటస్ ది స్కూల్ నుంచి 28 మంది పాల్గొనగా వారిలో 16 మంది విద్యార్థిని, విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రేటర్ హైదరాబాద్ ఇంటర్ స్కూల్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ - 2025, ప్రొఫెసర్ జయశంకర్ స్పోర్ట్స్ హబ్ వారు మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు మెడల్స్ , సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా విజేతలను అంబిటస్ విద్యాసంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి ఆదివారం అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రారంభించిన పాఠశాలలో విద్యార్థులు స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో రెండవసారి తమ విశేష ప్రతిభను కనబరిచడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు స్కేటింగ్ కోచ్ సిహెచ్ సైదులు, పిఈటి ఉమాపతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరడుగోమ్ము మండలం పేర్వాల గ్రామంలో బిజెపి మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం

- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి....
- కర్నాటి సురేష్ కుమార్ బి జె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..



**దేవరకొండ టౌన్ ఆగష్టు 03 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఇంటింటికీ బిజెపి,ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు అనే కార్యక్రమంలో భాగంగా పెర్వలా గ్రామం లో టేకులపల్లి సైదులు ఆధ్వర్యంలో పెర్వాల గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నాటి సురేష్ కుమార్ పాల్గొని ఆయన మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అమలు కాని ఆరు గ్యారంటీ లతో బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను నిట్ట నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి అభ్యర్థులకు మద్దతు తెలియజేస్తూ ప్రజల చేత 9240015366 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగిళ్ళ ఆంజనేయులు, బిజెపి సీనియర్ గోద రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్, మండల నాయకులు గంట లింగయ్య, ఆదెపు రమేష్, తదితరులు పాల్గొన్నారు..

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎండి ఫయాజ్ ఎన్నిక



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శిగా ఎస్.ఎండి ఫయాజ్ ను ఎన్నుకున్నారు. ఈనెల 1, 2 తేదీల్లో కల్వకుర్తి పట్టణంలో జరిగిన సిపిఐ జిల్లా మూడో మహాసభలో ముగింపు రోజు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహాల సమక్షంలో ఫయాజ్ ను సిపిఐ జిల్లా రెండో కార్యదర్శిగా ఎన్నుకోవడం ఎన్నుకున్నట్లు బాల నరసింహ తెలిపారు. కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన ఫయాజ్ 1994 నుండి సిపిఐ ఉద్యమాలలో విద్యార్థి యువజన రంగాలలో పనిచేస్తూ అంచలంచలుగా ఎదుగుతూ వచ్చారు. గత 6 సంవత్సరాలుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా పనిచేస్తూ వస్తున్న ఫయాజ్ ఈ మహాసభలో కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. మొత్తం 29 మంది కౌన్సిల్ సభ్యులు, ముగ్గురు క్యాండిడేట్ సభ్యులు, ఐదుగురు ఆహ్వానితులతో జిల్లా సమితిని 11 మంది కార్యవర్గ సభ్యులతో జిల్లా కౌన్సిల్ ఎన్నికైనట్లు బాల నరసింహ వెల్లడించారు.

# ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపాలిటీ బాలాపూర్ లో గౌడ సహకార సంఘం ఆధ్వర్యంలో వనం మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మరియు సురమాంభ సమేత కంఠ మహేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టిపిసిసి కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఈ ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బాలాపూర్ లో ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ లో గౌడ సహకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ సురమాంభ సమేత కంఠమహేశ్వర స్వామి వారి వార్షికోత్సవం మరియు శ్రీ వనం మైసమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కళ్ళెం ఎల్లారెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, నరహరి గౌడ్, గండికోట యాదయ్య, ధనరాజ్ గౌడ్, కృష్ణ గౌడ్, సురేష్ గౌడ్, అరవింద్ గౌడ్ గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశంసా పత్రం అందుకున్న బాతరాజు నరసింహారాజు

**చౌటుప్పల్, ఆగస్టు 03, (క్రైమ్ మిర్రర్):** ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో 126 మంది బాల కార్మికులను విముక్తి కల్పించడంలో కీలక పాత్ర పోషించిన స్కోప్ స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ బాతరాజు నరసింహ రాజును సిపి సుధీర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సిపి సుధీర్ బాబు మాట్లాడుతూ.. బాల కార్మికులు లేని సమాజం నిర్మాణంలో ప్రతి ఒక్కరు తన వంతు బాధ్యతను నిర్వహించాలన్నారు. చౌటుప్పల్ డివిజన్ పరిధిలో 11వసారి నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న బి నరసింహ రాజు సేవలను రాచకొండ సిపి సుధీర్ బాబు గుర్తించి నేరేడ్మెట్ లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అప్రిషియేషన్ సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ రాజు మాట్లాడుతూ.. చౌటుప్పల్ డివిజన్ పరిధిలో 126 మంది బాల




కార్మికులను విముక్తి కల్పించడం జరిగింది అన్నారు. తన సేవలను రాచకొండ సిపి సుధీర్ బాబు గుర్తించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. బాల కార్మికులు లేని సమాజం కొరకు తాను నిరంతరం శ్రమిస్తానని నరసింహ రాజు తెలిపారు.

# బాలాపూర్ జర్నలిస్టుకు అరుదైన గౌరవం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** జర్నలిస్టుగా అంకితభావం, సామాజిక సేవ, అనాథల పట్ల ఆప్యాయత, మూగజీవాల పట్ల మమకారంతో విశేష సేవలు చేపట్టడంలో భాగంగా బాలాపూర్ జర్నలిస్టు హెరిఒల్ల సంతోష్ కుమార్ కు ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ ఆధ్వర్యంలో డాక్టరేట్ ఆఫ్ సోషల్ సర్వీస్, ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యంగ్ ఎంటర్ పీనియర్ నెల్సన్ మండేలా ఎక్సలెన్సీ అవార్డును అందుకున్నారు.




ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ లాభార్జన లేకుండా సేవే మార్గంగా విశేష సేవలు అందిస్తున్న వారిని గుర్తించి ప్రోత్సహం అందించడంతో మరింత బాధ్యత, సేవ చేయాలని మార్గాన్ని రెట్టింపు చేస్తాయన్నారు. గౌరవ డాక్టర్ అవార్డుతో సత్కరించిన ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ నిర్వాహకులు డాక్టర్ పివిపి అంజనీకుమారి, డాక్టర్ అల్లూరి విల్సన్, గౌరవ ముఖ్య అతిథులు ఫిలిం యాక్టర్,మా ఈసీ మెంబర్ డాక్టర్ చింతకుంట మాణిక్ రావు, సీనియర్ జర్నలిస్ట్ హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర్ నారాయణ, ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ నిర్వాహకురాలు డాక్టర్ ఎన్ ఇందిరాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**చందూరు,క్రైమ్ మిర్రర్:** మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం బంగారిగడ్డ గ్రామంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఆరవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇది సేవా కార్యక్రమం రాజకీయాలతో సంబంధం లేదన్నా రు. మునుగోడు నియోజకవర్గంలో పేదలకు కంటి సమస్య అనేది ఉండకుండా చూస్తున్నామన్నారు. రాబోయే కాలంలో మునుగోడు లోనే కంటి ఆసుపత్రి నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉచిత కంటి ఆపరేషన్ లు నిర్వహిస్తామన్నారు. డబ్బుల కోసం కాంట్రాక్టర్ల కోసం నిర్మించింది కాళేశ్వరమన్నారు.. తుమ్మిడి హట్టి వద్ద నీరు లభ్యత ఉన్నా కూడా కాదని మేడిగడ్డ వద్ద నిర్మించారన్నారు. కాళేశ్వరం లో డిజైన్ లోపం, అశ్రద్ధ, నిర్లక్ష్యం, అవినీతి చోటుచేసుకుందన్నారు. కారకులు ఎంతటి పెద్దవారైనా సరే ఈ ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని సూచించారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గొర్రెల స్కాము, లిక్కర్ మాఫియా, గ్రానైట్ మాఫియా, ఇసుక మాఫియా, భూమాపియా లకు పాల్పడిన వారిని ఎంతటి వారినైనా శిక్షించాలని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. అనంతరం చండూరులో బ్రహ్మంగారి దేవాలయంలో నిర్మించిన అమ్మవారి బోనాలకు హాజరై రచక పూజలు చేశారు.



# ఈనెల 13న చలో హైదరాబాద్ కార్యక్రమం

- వికలాంగుల పెన్షన్ కొరకు మహాగర్జన విజయవంతం చేయండి
- హత్నూర లో ఘనంగా ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ వేడుకలు
- ఎమ్మార్పీఎస్ ఆత్మగౌరవ జెండా ఆవిష్కరణ
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 03:** మండల కేంద్రమైన హత్నూర లో నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ 31 వ సంవత్సర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. 31 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ స్ఫూర్తితో మాదిగలు ఆత్మగౌరవాన్ని తీసుకొచ్చిన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం ద్వారా 59 ఉపకులాలకు సమ న్యాయం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రకుల పేదల అనగారిన వర్గాల కోసం అనేక పోరాటాలు చేసి ఫలితాలు సాధించడం జరిగిందని చెప్పారు. అందులో ఆరోగ్యశ్రీ కార్డు, వికలాంగుల వృద్ధులు వితంతువుల ఒంటరి మహిళల పెన్షన్ కొరకు, రేషన్ బియ్యం కోటా పెంపు కొరకు, మహిళల అత్యాచారాలపై వారికి న్యాయం చేయటం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు కొరకు, అత్యున్నత భారత రాజ్యాంగాన్ని కాపాడటంతో పాటు, హక్కుల కొరకు పోరాటాలు చేసి విజయం సాధించామని చెప్పారు. భవిష్యత్తులో రాజ్యాధికారం కోసం సబ్బండ పేద వర్గాలను ఐక్యం చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాది పోరాటంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అగ్రకుల పేదలందరూ భాగస్వాములు కావాలని అంబేద్కర్ ఆశయ సాధన కోసం



మందకృష్ణ మాది గారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈనెల 13న చలో హైదరాబాద్‌లి వికలాంగుల చేయూత పెన్షన్ల కొరకు మహాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వారికి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లోల్ల మొగులయ్య మాదిగ, సీనియర్ నాయకులు మచ్కురి సాయిలు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, నల్లోల్ల పెంటయ్య మాదిగ, టైగర్ నరేందర్, పండుగ బాలకిషన్, వలిగారి లక్ష్మినారి, ఆశనోల్ల దుర్గా దాస్ మాదిగ, దనల్లోల్ల ప్రభు, కొండగళ్ల మల్లేష్, బక్కోల్ల నర్సింహులు, చిలిపి చెట్టి ఎల్లయ్య మాదిగ, నల్లోల్ల దశరథ్, పొట్లగల్ల నాగేష్, విజయ్, రాజలింగం, పసుల నారాయణ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెల్మకన్నలో ప్రభుత్వ భూమిని కాపాడాలి

- జాతీయ రహదారిపై గ్రామస్తులు రాస్తారోకో

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 03:** ప్రభుత్వ భూమిని కాపాడలంటూ స్థానిక ఎమ్మార్వో కి వ్యతిరేకంగా వెల్మకన్న గ్రామస్తులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. మెదక్ జిల్లా, కౌడిపల్లి మండలం, వెల్మకన్న గ్రామంలో సర్వే నంబర్ 447 కి చెందిన భూమి అన్యాక్రాంతం అయిందని గ్రామస్తులు ఆరోపించారు. వెల్మకన్న గ్రామ రెవెన్యూ పరిధి లో గల జాతీయ రహదారి పై 765డి నర్సాపూర్ నుండి మెదక్ ను కొద్దిసేపు దిగ్బంధించారు. వెల్మకన్న గ్రామంలో 447 సర్వే నంబర్ భూమి అన్యాక్రాంతం అవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామ ప్రజలు, యువకులు పార్టీలకతీతంగా నిరసన ధర్నా చేపట్టారు. రెవెన్యూ, అటవీ శాఖ అధికారులకు, కలెక్టర్



కార్యాలయం, పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడంతో విసుగు చెందిన గ్రామస్థులు రహదారిపై ధర్నాకు దిగారు. చూద్దాం ఇప్పటికైనా అధికారులు మత్తు వీడుతుందో లేదో.

# చేవెళ్ల మండల బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏర్పాటు

- ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా పదవి ప్రమాణం
- బీసీలకు న్యాయం కోసం కృషి చేస్తాం

**క్రైమ్ మిర్రర్ చేవెళ్ల :** చేవెళ్ల మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కమ్మెట గ్రామానికి చెందిన శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా మల్కాపూర్ గ్రామానికి చెందిన చాకలి వెంకటేష్ నూతనంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీకి జాతీయ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య స్వయంగా పదవి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ, "తెలంగాణలో అన్ని స్థాయిల పదవుల్లో బీసీ నేతలు ఉండాలి. బీసీల హక్కుల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు కనీసం 42% ప్రాతినిధ్యం రావడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలి" అని పేర్కొన్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన శేఖర్ గౌడ్ మాట్లాడుతూ, "మాపై నమ్మకంతో పదవులు ఇచ్చిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు. బీసీల అభివృద్ధి కోసం అహర్నిశలు



శ్రమిస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు బండమీద వెంకటయ్య, శంకర్పల్లి మండల అధ్యక్షుడు మన్నె వెంకటేష్ ముదిరాజ్, బీసీ సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలంగాణలో గడప గడపకు బిజెపి

- రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా గడపగడపకు తీసుకెళ్లాలని మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నిర్ణయించినట్లు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్ తెలిపారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ 22 వ వార్డులో ఆదివారం నాయకులు, కార్యకర్తలు ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధిపనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై ప్రజలకు వివరించేలా కల్వకుర్తి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన స్థానిక ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించే కార్యక్రమాన్ని తలపెట్టామని అన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజల తరిలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి బూత్ కమిటీ అధ్యక్షుడు కూన ప్రవీణ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బృంగి వివేకానంద, మాజీ అధ్యక్షుడు బోడ నరసింహ, శ్రీకాంత్, శివరామకృష్ణ, లక్ష్మీనరసింహ, తదితరులు పాల్గొన్నారు.



మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీగా నియమితులైన ధ్యాసని తిరుపతి రెడ్డిని నంది హిల్స్ కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు పొందాలని కాలనీవాసులు కోరుకున్నారు. బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)



మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపటిన శంకర్ కుమార్ నాయక్, క్రైమ్ సిఐ గౌరి నాయుడు, ఎస్ ఐ లు శ్రీనివాస్ రెడ్డి, మలేష్ ,సారంగపాణికు బాలాపూర్ మండలం సిఐటియు అధ్యక్షుడు దాసరి బాబు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)



# పథకాలు అమలు చేయండి

- పొలంలో మహిళా రైతు కూలీలతో సీపీఐ నిరసన

**మిర్యాలగూడ,ఆగస్టు 3(క్రైమ్ మిర్రర్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నాయని సీపీఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆరోపించారు. దామరచర్ల మండలంలోని కొండ్రపోల్ గ్రామంలో మహిళా రైతు కూలీలతో కలిసి సీపీఐ కార్యకర్తలు పొలాల్లోనే నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిత్యావసర ధరలు భగ్గుమంటుండగా, రాష్ట్ర ప్రభుత్వం ఆత్మీయ భరోసా,మహాలక్ష్మి వంటి పథకాలను అమలు చేయకపోవడం వల్ల పేదలు ఇరుకుల్లో పడుతున్నారు అని అన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం మతాన్ని ముద్ర చేసి సామ్రాజ్యవాద శక్తులకు పాలకులుగా మారిందని ఆయన విమర్శించారు. దేశ జనాభాలో 80 శాతం పైగా బడుగు, బలహీన వర్గాలవారేనని గుర్తుచేస్తూ, వారి సంక్షేమాన్ని పూర్తిగా పక్కనపెట్టిన పాలకులు ప్రజా వ్యతిరేకులు కావచ్చని హితవు పలికారు. తక్షణమే పథకాల అమలు ప్రారంభించి, పేదల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇలా నిర్లక్ష్యం కొనసాగితే, అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పెద్ద ఉద్యమాన్ని ప్రారంభిస్తాం అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధనావత్ బుజ్జి, లలిత, మంగ్లీ, జూబ్లీ, తమిళి, రాణి, సుధా, సావిత్రి, నాగమ్మ, రాములమ్మ, నాగమణి, మమతలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఖమ్మం పట్టణ లారీ యజమానుల సంఘం ఎన్నికలు

- ఖమ్మం పట్టణ లారీ యజమానుల సంఘం అధ్యక్షులుగా బోయపాటి కృష్ణకుమారి

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిది):** ఖమ్మం పట్టణ లారీ యజమానుల సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం లారీ యూనియన్ ఆఫీస్ లో జరిగాయి. ఇప్పటికే అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు ఇద్దరు జాయింట్ సెక్రటరీలు పదవులు ఏకగ్రీవం కాగా మరో ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి పదవి కోసం జరిగిన ఎన్నికల పోటీలో ప్రధాన కార్యదర్శిగా బోయ శ్రీను ఉపాధ్యక్షుడు గా ఇండిపెండెంట్ అభ్యర్థి పొట్లపల్లి సర్వయ్య పై తేజావత్ వీరన్న 78 ఓట్లతో విజయం సాధించారు. నాలుగు కీలక పదవులతో పాటు ఎనిమిది మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్ల పదవులు ఇంతకు ముందే ఏకగ్రీవయ్యాయి. ఇందులో అధ్యక్షులుగా బోయపాటి కృష్ణకుమారి ఉపాధ్యక్షుడిగా బి శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీగా మస్తాన్ వలి మహమ్మద్ అలీమ్ తో పాటు ట్రెజరర్ గా చంద్ర సీతారాం తో పాటు మరో ఎనిమిది మందిని ఈసీ మెంబర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లారీ ఆఫీస్ లో సంబరాలు అంబరాన్ని అంటాయి.



# గోకారం చెరువును వెంటనే పునరుద్ధరించాలి



- జినుకుంటలో లెదర్ పార్కును తక్షణమే ఏర్పాటు చేయాలి
- ఈ ప్రాంతంలో గల వనరులతో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ మండల పరిధిలోని గోకారం చెరువును తక్షణమే పునరుద్ధరించాలని, జిల్లాలో గల వనరులను, ముడి సరుకులతో ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, బల్మూర్ మండలం జినుకుంట గ్రామ శివారులో లెదర్ పార్కుకు కేటాయించిన 23 ఎకరాలలో లెదర్ పార్క్ ను ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం. బాల నరసింహ డిమాండ్ చేశారు. ఆదివారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా నూతన కార్యదర్శి ఎస్ ఎం డి ఫయాజ్ తోకలిసి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా తృతీయ మహాసభలను ఆగస్టు 1, 2 తేదీలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహాసభలలో 9 తీర్మానాలను ఆమోదింప చేయడం జరిగిందని అట్టి తీర్మానాలను రానున్న కాలంలో అమలు దిశగా పార్టీ ఆధ్వర్యంలో ముందుకు సాగుతామన్నారు. మహాసభలలో చేసిన తీర్మానాలు మొదటిది గోకారం చెరువును పునరుద్ధరించాలని, జినుకుంటా గ్రామ శివారు ప్రాంతంలో లెదర్ పార్కు కు కేటాయించిన 23 ఎకరాలలో తక్షణమే ఇండస్ట్రీ పార్కును ఏర్పాటు చేయాలని, పాలెం సమీపంలో పారిశ్రామిక ఇండస్ట్రీ పార్కును ఏర్పాటుచేసి ఆసక్తివారికి కేటాయించాలని, జిల్లాలో పలు ఎత్తిపోతల పథకాల ద్వారా నీటి సామర్థ్యం పెరగడంతో చేపల పెంపకానికి అనువుగా ఉండటంవల్ల మత్స సంపద నిలువకు కోల్డ్ స్టోరేజ్ లను నెలకొల్పాలని, కొల్లాపూర్, కల్వకుర్తి, ప్రాంతాలలో మామిడి పంట విస్తీరంగా సాగు కావడంతో పంటను హైదరాబాద్ మార్కెట్ కు తీసుకెళ్తే దళారులు తరుగు నాణ్యత పేరుతో మోసం చేస్తున్నారని మామిడి అధరిత మార్కెట్ యార్డ్ ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే జిల్లాను విద్యాపరంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ పాలిటెక్నికల్ కళాశాలలను ప్రతి నియోజకవర్గానికి ఒకటి ఏర్పాటు చేయాలన్నారు. ఈ ప్రాంతంలో గల ముడి సరుకులు ఖనిజాలు విరివిగా ఉండటంతో సిమెంటు కాగితపు పరిశ్రమలను ఏర్పాటు చేయాలన్నారు. కే ఎల్ ఐ పథకం ద్వారా చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదని, ఉపకాల్వలు పూర్తి చేయలేదని, తూములు సెటర్లు లేవని వెంటనే వాటిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కే ఎల్ ఐ డిజైన్ లో ప్రధాన కాలువ సామర్థ్యాన్ని తగ్గించి కాలువలు నిర్మాణం చేశారని దీంతో కె ఎల్ ఐ పేరులో ఉన్న కల్వకుర్తికి సాగునీరు రావడంలేదని, ఈ అంశాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని యుద్ధ ప్రాతిపదికన కె ఎల్ ఐ చివరి ఆయకట్టుకు సాగునీరు అందించడంతోపాటు భూసేకరణ చేసి రైతులకు నష్టపరిహారం అందించి ఉపకాల్వల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని హక్కులను హరించి 10 గంటలకు పెంచిన జీవోను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రాంతానికి రైల్వే మార్గం లేదని ఎన్నికల సమయంలో పలు పార్టీలు మాచర్ల -జడ్చర్ల, రాయచూర్ -జడ్చర్ల ప్రాంతాలకు రైల్వే మార్గం ఏర్పాటు చేశామని హామీలు ఇచ్చారని అట్టి హామీలను ప్రస్తుత ప్రభుత్వం నిలుపుకోవాలన్నారు. కల్వకుర్తి నంద్యాల హైవే నిర్మాణంలో భాగంగా సోమశిలలో బ్రిడ్జి ఏర్పాటు చేస్తున్నారని రోడ్డు మార్గంతో పాటు రానున్న కాలంలో రైల్వే లైన్ కూడా ఉపయోగపడే విధంగా బ్రిడ్జ్ నిర్మించాలన్నారు. గత 13 సంవత్సరాలుగా పేదలకు ఇండ్ల నిర్మాణాలు చేపట్టలేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్న తరుణంలో పేదలకు ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇల్లు అందించాలని, రాజకీయ జోక్యంతో పేదలకు ఇల్లు ఇవ్వకుంటే సిపిఐ పక్షాన పోరాటం చేస్తామన్నారు. మహా సభలలో 11 మంది సభ్యులతో కార్యవర్గం, 29 మంది కౌన్సిల్ సభ్యులు, నలుగురు ఆహ్వానితులుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## పోరాటాలకు పుట్టినిల్లు పాలమూరు గడ్డ

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్

పోరాటాలకు పుట్టినిల్లు పాలమూరు గడ్డ అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ ఎండి ఫయాజ్ అన్నారు. సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా నూతన అధ్యక్షులుగా ఫయాజ్ ను ఎన్నుకోవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా సిపిఐ కార్యదర్శిగా ఎన్నికైన ఫయాజ్ మాట్లాడుతూ.. ఉద్యమాలకు పోరాటాలకు పుట్టినిల్లు ఉమ్మడి పాలమూరు జిల్లా అని అలాంటి జిల్లాకు కార్యదర్శిగా ఎన్నుకోవడం అదృష్టమని ఆయన అన్నారు. దేశానికి ఎంతోమంది మేధావులను అందించిన జిల్లా పాలమూరు జిల్లా అని, దశాబ్దాలుగా పాలమూరు పల్లెల్లో ప్రగతి నింపాలని సిపిఐ ఎన్నో ఉద్యమాలు చేసిందన్నారు. కె ఎల్ ఐ ప్రాజెక్టుకు కటికనేని గోపాల్ కృషి ఎనలేనిదని ఆయన గుర్తు చేశారు. 1980-1990 సంవత్సరంలో సిపిఐ ఆధ్వర్యంలో కే ఎల్ ఐ కోసం పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. కర్షకులకు, కార్మికులకు అండగా సిపిఐ అండగా ఉందన్నారు. ఆగస్టు ఒకటి రెండు తేదీలలో నిర్వహించిన జిల్లా తృతీయ మహాసభలకు అశేషంగా స్వచ్ఛందంగా 2500 మందితో కవాతు చేసి జిల్లాలో సిపిఐ బలంగా ఉందని మరోసారి నిరూపణ కావడం ఇది జిల్లా ప్రజల విజయం అన్నారు. జిల్లా ప్రజలకు మౌలిక సదుపాయాలు వసతుల కోసం సిపిఐ పోరాడుతూనే ఉంటుందని, మొబైల్ వాడకం ఎక్కువ కావడంతో మానవ సంబంధాలు మంట కలిసి పోతున్నాయని, మానవ సంబంధాలు పెంపొందించేందుకు సిపిఐ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు టీ నరసింహ, కే యేసయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు పి పరశు రాములు, సిహెచ్ శ్రీనివాసులు, నాయకులు యూసుఫ్, శివకృష్ణ, దార దాసు, శంకరయ్య తదితరులు ఉన్నారు.



# మిర్యాలగూడలో స్నేహితుల దినోత్సవం ఉత్సాహంగా

**మిర్యాలగూడ, ఆగస్టు 3 (క్రైమ్ మిర్రర్):** మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) స్నేహితుల దినోత్సవ బ్యాండ్స్ ధరించి పార్టీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఎల్ఆర్ బ్రదర్స్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, గిరిధర్, జలందర్ రెడ్డి, షేక్ జవెద్, రుణాల్ రెడ్డి, ఎండి. మొయిజ్, రమేష్ నాయక్, చల్ల వెంకన్న, బంటు లక్ష్మీనారాయణ, పొదిల వెంకన్న, ఉబ్బపల్లి కాశయ్య, జానకిరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెరువులోకి చేప చేరేనా?

వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో చేప పిల్లల పంపిణీకి ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. కానీ ఈ ఏడాది ఎలాంటి హడావుడి కనిపించడంలేదు. దీనిపై ప్రభుత్వం ఎలాంటి ఆదేశాలు ఇవ్వకపోవడంతో అధికారులు ఆసక్తి చూపించడంలేదు. వేసవిలోనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి క్షేత్రస్థాయిలో చేపల సీడ్ చెరువులను పరిశీలించి ఆ తర్వాత అర్హులైన వారికి టెండర్లు ఇవ్వాల్సి ఉంది. ఇప్పటివరకు ఇలాంటి చర్యలేవి చేపట్టకపోవడంతో ఈ సారి చేప పిల్లల పంపిణీ ఉంటుందో? లేదో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతేడాది ఈ పథకం కొనసాగింపు విషయంలో ఆలస్యంగా నిర్ణయం తీసుకుంది. జిల్లాలోని చెరువుల్లో, ప్రాజెక్టుల్లో 72.93 లక్షల చేపపిల్లల విడుదల చేసేందుకు లక్ష్యం నిర్దేశించారు. కానీ టెండర్ ప్రక్రియ ఆలస్యంగా జరగడంతో కేవలం 47.39 లక్షల చేప పిల్లలను మాత్రమే విడుదల చేశారు. గతేడాది సరఫరా చేసిన చేప పిల్లలకు సంబంధించిన బిల్లులు కూడా మంజూరు కాలేదని అధికారులు చెబుతున్నారు. చేప పిల్లల పంపిణీకి నిధుల కొరతతో పాటు వర్షాభావ పరిస్థితులు కూడా కొంత ఇబ్బందికరంగా మారాయి. ఈసారి ఉచిత చేపపిల్లల పంపిణీని చేపట్టకుంటే మత్స్య కార్మికుల ఉపాధిపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం టెండర్లు పిలిచి లక్ష్యం మేరకు చేప పిల్లలు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని మత్స్య కార్మికులు కోరుతున్నారు. చేప పిల్లలను సీజన్ ప్రారంభంలో చెరువుల్లో వదిలితే ఎనిమిది, తొమ్మిది నెలల్లో చేపలు పెరిగి ఆశించిన దిగుబడి లభిస్తుంది. కానీ అదును దాటాక చేప పిల్లలను పోసినా ఉపయోగం ఉండదు. ఆలస్యమైతే చేపలు ఎదగపోవడంతో పాటు దిగుబడి తగ్గుతుంది. సాధారణంగా జూలైలో 50, 60 రోజుల చేప పిల్లలను చెరువుల్లో వదులుతారు. ఫిబ్రవరి మార్చి నాటికి చేప ఎదుగుతుంది. దీంతో మత్స్యకారులకు ఉపాధి లభిస్తుంది. జూలై తరువాత పిల్లలను కొనుగోలు చేసి వదిలినా చేప ఎదిగే అవకాశం ఉండదు. మార్చి నాటికి చెరువుల్లో నీటిమట్టం కూడా తగ్గిపోతుందని, ఈ ఏడాది ఉచిత చేప పిల్లలు లేనట్టేనని మత్స్యకారులు ఆవేదన చెందుతున్నారు.

# ఏదులాపురం ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల వెల్ఫేర్ సంఘం అధ్యక్షులు ఎస్ విజయ్ మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీలో ప్రజలు అనేక సమస్యలకు గురి అవుతున్నారు కనీస మౌలిక సదుపాయాలు సిసి రోడ్లు డ్రైనేజీ వీధి దీపాలు మిషన్ భగీరథ రైతు బజారు గ్రంథాలయం మినీ స్టేడియం వాకింగ్ ట్రాక్ మక్కా పురుగుల నిర్మూలన మొదలగు సమస్యలను ఈ సమావేశం నందు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సంఘ కార్యదర్శి ఎర్రమల శ్రీనివాసరావు మున్సిపాలిటీ పరిధిలోని కాలనీ సమస్యలను ఏకరవు పెట్టారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘ అధ్యక్షులు తెలంగాణ జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా వివక్షతకు గురి అయి అభివృద్ధికి నోచుకోని ఖమ్మం రూరల్ మండలంలోని కొన్ని గ్రామాలను ఎదులాపురం పరిధిలోని 50 వెంచర్లను కలుపుతూ ఏదులాపురం మున్సిపాలిటీగా ఏర్పరిచిన రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తూ మున్సిపాలిటీని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉంది అని గుర్తు చేశారు. ఆర్టిఐ కమిషనర్ పివీ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలోని ప్రజలు కనీస అవసరాలు కోరుకుంటున్నారు అందించాల్సిన బాధ్యత పాలకులది ప్రభుత్వాలది అని అవి సాధించుట కొరకు ప్రజానీకం ఉద్యోగస్తులు పోరాటాల ద్వారానే సాధించుకోవాలి అని కోరినారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ నేను పాలేరు నియోజకవర్గం నకు చెందిన వాడిని ఈ సంఘానికి ఎటువంటి సహాయ సహకారాలు అయినా అందించడానికి సిద్ధంగా ఉంటాను మీరు ఎల్లప్పుడూ నా దగ్గరికి రావచ్చు అని చెప్పారు. మక్కా పురుగుల నిర్మూలన తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఏదులాపురాన్ని అభివృద్ధి చేయడమే



లక్ష్యంగా మంత్రి పొంగులేటి పెట్టుకొని ఏదులాపురం మున్సిపాలిటీగా మార్చి దేశంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు రచించారు అవి పూర్తి చేస్తారు అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు ఉద్యోగ సంఘం జేఏసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు గుంటపల్లి శ్రీనివాస్ కస్తాలా సత్యనారాయణ అధ్యక్షులు కార్యదర్శులు వర్న పుల్లయ్య రవికుమార్ మోదుగు వేలాద్రి గౌరవ అధ్యక్షులు ఊడుగు వెంకటేశ్వర్లు అసోసియేట్ అధ్యక్షులు బి శోభన్ జమ్మి జయపాల్ కిషన్ నాయక్ దరావత్ రాములు ఎన్ శంకర్ కోశాధికారి గందసరి మల్లయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి వై దేవయ్య ప్రచార కార్యదర్శి పేరుమాలపల్లి శ్రీనివాసులు మహిళా కార్యదర్శి డి నాగమణి రాణి శ్రీదేవి ఉపాధ్యక్షులు కార్యదర్శులు టి వెంగళరావు మద్ది పుల్లయ్య గుండ మధుకర్ రెడ్డి తెగుళ్ల శ్రీనివాస్ గుంటి మల్లికార్జున్ జె వీరన్న వై సాయిబాబా కిషన్ నాయక్ రాముడు నాయక్ సుంకర శ్రీనివాస్ మొదలుగువారు పాల్గొన్నారు.

# పాత నాణేలకు లక్షలు ఇస్తాం..!

పాత నాణేలకు లక్షల రూపాయలు ఇస్తామంటూ నగరంలో కొత్త దోపిడీ మొదలైంది. సైబర్‌నేరగాళ్లు వృద్ధుల ఆశలను ఆసరాగా చేసుకొని వారిని ఉచ్చులోకి దించి దోచేస్తున్నారు. ఇటీవల నగరంలోని రాంనగర్‌కు చెందిన ఓ 74 ఏళ్ల వృద్ధుడి నుంచి పాతనాణేలకు పెద్దమొత్తంలో డబ్బులు ఇస్తామంటూ చెప్పిన సైబర్ నేరగాళ్లు అతడి నుంచి రూ. 4.27లక్షలు కొట్టేశారు. %ఫేస్‌బుక్‌లో ప్రకటన చూసి నాణేలకు డబ్బులు ఇస్తారని నమ్మిన బాధితుడు అందులో పేర్కొన్న నంబర్‌కు కాల్ చేశాడు. మనోజ్‌కుమార్‌తో పాటు మరికొందరు తమకు తాము పరిచయం చేసుకుని బాధితుడి దగ్గర ఉన్న పాతకాయిన్స్‌కు రూ. 72లక్షలు ఇస్తామంటూ నమ్మించారు. ఇందుకోసం రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్, ఆర్‌బీఐ ఎన్‌ఓసీ, ట్రావెల్, లాడ్జింగ్, కొరియర్‌తో సహా ఇతర చార్జీలు ఉంటాయని చెప్పి .. అందుకోసం కొన్ని డబ్బులు పంపాలంటూ సూచించారు. దీంతో బాధితుడు నేరగాళ్లు సూచించిన అకౌంట్‌కు 28సార్లు యూపీఐ ద్వారా రూ. 4,72,590లు చెల్లించాడు. డబ్బులు ముట్టిన తర్వాత నేరగాళ్లు స్పందించడం మానేశారు. దీంతో బాధితుడు సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. ఇటీవల రూ. 20 నాణానికి రూ. 50లక్షలు ఇస్తామంటూ ఆన్‌లైన్‌లో ప్రకటన ఇచ్చిన కొందరు.. నగరంలోని దరూల్‌షిఫా చెందిన ఒక వృద్ధుడిని మోసం చేశారు. పాతనాణేలకు పెద్ద మొత్తంలో డబ్బులు ఇస్తామంటూ చెప్పడంతో బాధితుడు నమ్మాడు. ఆర్‌బీఐ నుంచి ఎన్‌ఓసీ తీసుకోవాలని అందుకు కావలసిన ఫా ర్మాలిటీస్ పూర్తిచేయాలని, ఇతర చార్జీలు కలిపి సు మారుగా రూ. 2లక్షలు దోచేశారు. ఆ తర్వాత నేరగాళ్లు స్పందించకపోవడంతో బాధితుడు సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఇలాంటి ఘటనలకు సంబంధించి నగరంలో వా రానికి మూడు నుంచి నాలుగు ఫిర్యాదులు వస్తున్నాయని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. సోషల్ మీడియాలో ప్రకటనలు చూసి వాటిని నమ్మి చాలామంది మోసపోతున్నారు. ప్రధానంగా సీనియర్ సిటిజన్స్‌నే టార్గెట్‌గా చేసుకుని సైబర్ నేరగాళ్లు తమ దందా కొనసాగిస్తున్నారు. పాత నాణేలు ఉంటే తమకు పంపించాలని, వాటికి పెద్ద ఎత్తున ఖరీదు కట్టి ఇస్తామంటూ సోషల్ మీడియాలో ప్రకటనలు ఇచ్చి.. వాటిని చూసి కాల్ చేసి న వారిని ట్రాప్ చేస్తున్నారు. ఆ తర్వాత వారి దగ్గర నుంచి ముందస్తు చెల్లింపుల పేరుతో డబ్బులు కొట్టేస్తున్నారు. ఈ మధ్య కాలంలో సైబర్‌నేరగాళ్లు ఎంచుకున్న ఈ కొత్త పంథాతో పోలీసులకు తలనొప్పిగా మారింది. పాతకాలం నాటి నాణేలకు డబ్బు లు ఇస్తామని ఆర్‌బీఐ ఎక్కడా ప్రకటించక పోయి నా డబ్బుల కోసం ఇటువంటి కేటుగాళ్ల చేతిలో మోసపోవద్దని సైబర్ పోలీసులు సూచిస్తున్నారు.

**సోషల్‌మీడియా వేదికగా మోసాలు..**

ఫేస్‌బుక్, ఇన్‌స్టా, వాట్సప్ వేదికలుగా సైబర్ నేరగాళ్లు ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నారు. ఫేస్‌బుక్‌లో యాడ్ ఇచ్చి పాత నాణేలు ఉంటే తమను సం ప్రదించాలంటూ చెప్పడంతో కొందరు వాటిని చూసి మోసపోతున్నారు. ప్రధానంగా కొందరు సీనియర్ సిటిజన్స్‌కు కాయిన్స్ కలెక్షన్ అలవాటుగా ఉంటున్న నేపథ్యంలో వారు ఎక్కువగా ఈ తరహా మోసాలకు గురవుతున్నట్లుగా సైబర్ పోలీసులు తెలిపారు. ఇటువంటి మోసాలకు గురయ్యే క్రమంలో ఆర్‌బీఐ నుంచి ఎన్‌ఓసీ కూడా తీసుకురావాలని కొన్ని ఫేక్ పత్రాలు చూపిస్తే నమ్మవద్దని, ఆర్‌బీఐ అలాంటి ప్రకటనలు చేయదని వారు పేర్కొన్నారు. పాతనాణేలకు అధిక డబ్బులు ఇస్తామంటూ ఎవరైనా చెబితే వెంటనే తమకు తెలపాలంటూ పోలీసులు సూచించారు.